# Prime Minister speaks to His Excellency President Volodymyr Zelenskyy of Ukraine

February 26, 2022

---

## ఉక్రెయిన్ అధ్యక్షుడు గౌరవనీయ వోలోదిమిర్ జెలెన్స్కీతో ప్రధానమంత్రి సంభాషణ

**ప్ర**ధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ తెల్లవారుజామున ఉక్రెయిన్ అధ్యక్షుడు గౌరవనీయ వోలోదిమిర్ జెలెన్స్కీతో సంభాషించారు.

ఉక్రెయిన్‌లో ప్రస్తుత సంఘర్షణాత్మక పరిస్థితి గురించి ప్రధానమంత్రికి ప్రెసిడెంట్ జెలెన్స్కీ ఈ సందర్భంగా వివరించారు. ఈ సంఘర్షణల్లో ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లడంపై ప్రధానమంత్రి తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. హింసకు తక్షణం స్వస్తిపలికి చర్చల వైపు దృష్టి మళ్లించాలన్న తన పిలుపును ఆయన పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు ఏ రూపంలోనైనా సహకరించడానికి భారత్ సుముఖంగా ఉందని తెలిపారు.

ఉక్రెయిన్‌లో ఉన్న భారత విద్యార్థులు, పౌరుల భద్రత-రక్షణపై దేశం తరఫున ప్రధాని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారత పౌరులను సత్వరం సురక్షితంగా తరలించే ప్రక్రియను వేగిరపరచాలని ఉక్రెయిన్ అధికారులను ఆయన కోరారు.

న్యూఢిల్లీ
ఫిబ్రవరి 26, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.